మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 119 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

మంగళవారం 30 జులై 2024




## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

- విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు
- కమిషన్ రద్దు చేయాలని కేసీఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు?
- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రం లోగా నియమిస్తావ ంన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడు తున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో

మిగతా 2లో..

## నేడు రెండో విడత రుణమాఫీ

### లాంఛనంగా మొదలుపెట్టనున్న సీఎం

### రూ.1.50 లక్ష లోపు రుణాలు చెల్లింపు

- ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షన్నర రుణాల జమ
- ఆగస్ట్ 15 లోగా రూ. 2లక్షల మాఫీ
- సీఎం ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియ జేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క టిగా నెరవేరుస్తూ వస్తోంది.అందులో ముఖ్య మైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి

మిగతా 2లో..



- జీఎస్టీ అక్రమాలపై అసెంబ్లీలో చర్చ!
- సీరియస్ గా తీసుకున్న సీఎం రేవంత్
- నేడు సభ ముందుకు కమర్షియల్ ట్యాక్స్ స్కామ్
- త్వరలో పలువురు అధికారుల అరెస్ట్

## 'సోమేశ్'కు బిగుస్తున్న ఉచ్చు

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఆయన సిఎస్ కాదు.. కల్వకుంట్ల ఫ్యామిలీకి నమ్మిన బంటు అని తెలంగాణ మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై తెలంగాణ కాంగ్రెస్ సెటైర్ వేసింది. జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌కుమార్ పై కేసు, వాణిజ్య పన్నుల శాఖ ఫిర్యాదుతో సిసిఎస్‌లో కేసు నమోదు కావడంతో పాటు, ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితుడిగా పేరు అంటూ వార్త పత్రికల్లో వచ్చిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసింది. అలాగే ప్రజా ధనానికి కస్టోడియన్ గా ఉండాల్సిన మాజీ సిఎస్ ప్రజాధనం దోపిడీకి మార్గదర్శిగా మారారని కాంగ్రెస్ ÷ర్ అయ్యింది.

మిగతా 2లో..

## దేశంలో భయాందోళనలు సృష్టించే కుట్ర

- భాజపా వ్యూహాన్ని ప్రతిపక్షాలు తిప్పికొడతాయి
- అగ్నివీర్‌లను మోసం చేస్తోన్న మోదీ ప్రభుత్వం
- ఇద్దరి ప్రయోజనం కోసం పనిచేస్తున్న ప్రధాని
- బడ్జెట్ ప్రసంగంలో రాహుల్ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి.బడ్జెట్ పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామికవేత్తలు దేశంలోని మౌలిక సదుపాయాలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్తల పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజు.. రాహుల్‌కు సభానియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్.. అధికార పక్ష నేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తా మన్నారు. గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపిం చారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈ భయం వ్యాపిస్తోందన్న రాహుల్.. భాజపా ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్.. వీరి పింఛను

మిగతా 2లో..


## మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురిపై సీబీఐ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే. కేసు విచారణ ఆగస్టు 8న జరుగనున్నది. తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజర య్యారు. తిహార్ జైలులోనే కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది.సీఎం కేజ్రీవాల్‌తో పాటు మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు నేతలకు

మిగతా 2లో..

## ప్రజా నాడి




## జిష్ణుదేవ్‌తో సీఎం రేవంత్ భేటీ

### - గవర్నర్‌గా రావడంపై అభినందనలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం 9గంటల సమయంలో రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన సంగతి తెలిసిందే. నూతన గవర్నర్ వచ్చిన సందర్భంగా రేవంత్ రెడ్డి ఆయణ్ను కలిశారు. రాష్ట్ర ప్రజల తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు సీఎం వెళ్లారు. ఈ నెల 31న రాజ్ భవన్‌లో జిష్ణుదేవ్ వర్మను గవర్నర్‌గా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. గతంలో జిష్ణుదేవ్ వర్మ త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. ఈయన త్రిపుర రాజకుటుంబానికి చెందిన వ్యక్తి కాగా..1990లో రామజన్మభూమి ఉద్యమానికి ఆకర్షితులపై బీజేపీలో చేరారు. తెలంగాణ ఇన్‌ఛార్జ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ కావడంతో ఆయన ఇవాళ రిలీవ్ కానున్నారు. ÷ాసనసభ సమావేశాల అనంతరం

మిగతా 2లో..



## శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

### - 3 గేట్లు దిగువకు నీరు విడుదల

నాగర్ కర్నూల్ జిల్లా జులై29 (ప్రజా మంటలు): నారాయణపూర్ ఆల్మట్టి నుండి వస్తున్న వరదలతో జూరాలను తాకి శ్రీశైలం రిజర్వాయర్ లోకి వడివడిగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం నుండి మూడు గేట్ల ద్వారా నీటిని వదలడంతో సాగర్ కు వరద జలాలు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం గేట్లు తెరుసుకోవడంతో సమీప ప్రాంతాల ప్రజలు ప్రాజెక్టు నీటిని చూసి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నీటిపారుదల శాఖ అధికారులు ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అతివేగంగా

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# దేశంలో భయాందోళనలు సృష్టించే కుట్ర

కోసం బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. వేల సంవత్సరాల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హత మార్చారు. చక్రవ్యూహంలో హింస, భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకొని బలైపోయాడు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు.కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బ్జడెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు. ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు. ఈ క్రమంలో దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన 'అగ్నిపథ్' పథకాన్ని రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇదే అంశంపై పార్లమెంటులో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాట్టు తెలిపారు. మరోవైపు బ్జడెట్‌పైనా విపక్ష నేత అపోహలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇస్తారని అన్నారు. 'దేశ సరిహద్దు రక్షణలో జవాన్లు నిమగ్నమై ఉంటారు. జాతీయ భద్రతకు సంబంధించి సున్నితమైన అంశమిది. అగ్నివీర్ సమస్యపై దేశాన్ని తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పీకర్ అవకాశం ఇచ్చినప్పుడు ఓ ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్‌లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అంశాన్ని రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అమరులైన అగ్నివీరుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని రక్షణశాఖ మంత్రి చెప్పారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం పరిహారం ఇవ్వడం లేదని, అది కేవలం ఇన్సూరెన్స్ మాత్రమేనని స్పష్టం చేశారు.

# బీహార్‌లో కూలుతున్న బ్రిడ్జిలు..

## నితీశ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవలే రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది.బ్రిడ్జిలు కూలిన ఘటనలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది.కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పలకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు.400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్‌ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్‌ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్‌ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ఎ÷-లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

## - 3 గేట్లు దిగువకు నీరు విడుదల



వాహనాలను నడపకుండా ప్రాజెక్టు సమీపానికి వెళ్లకుండా నివారిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుండి 4,74,227 క్యూసెక్కులు వరద వస్తున్నది. దిగువకు 1, 63,689 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 3 గేట్ల ద్వారా 76,056 క్యూసెక్కులు,కుడి ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా 63,133 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వస్తున్న వరదల ఆధారంగా మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు 215 టీఎంసీలకు సమానంగా చెప్పవచ్చు. 2023లో శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండలేరు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభంలోనే వరదలు వచ్చి 15 రోజులలోనే శ్రీశైలం నిండుకుండల తలపించడం చూపరులకు ఆనందం కలిగిస్తోంది. వరద ఉధృతి చూస్తుంటే మరికొన్ని గంటల్లోనే మరో నాలుగు గేట్లు తెరిచే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెప్పడం విశేషం.ప్రస్తుతం 878.9 0 అడుగులకు చేరుకున్నది. 179 టీఎంసీలు నిల్వ ఉన్నది. శ్రీశైలం వరద గేట్ల నుండి బకెట్ పోర్షన్ లో పడి దాదాపు 200 అడుగుల వరకు మంచు రూపంలో పైకి ఎగసి మళ్లీ వందల మీటర్ల దూరంలో పొగ మంచు రూపంలో ముందుకు పడుతుంది. ఈ సుందర దృశ్యాన్ని చూడటానికి రెండు కళ్ళు చాలవు. అల్లంత దూరాన ఎగిసిపడుతున్న నీటి దృశ్యాలు ఇంద్రధనస్సు చూసి సెల్ఫీలు దిగుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. ఒక్కసారిగా గేట్లు నుండి కిందకు దూకిన వరద బకెట్ పోర్షణలో పడగానే హైడ్రాలిక్ జంప్ తీసుకుంటుంది. దాంతో బకెట్ పోర్షన్ నుండి ఒక్కసారిగా పైకెగిసిపోతుంది. కొన్ని వేల టన్నుల బరువుతో వచ్చే వరద బరువును నిర్వీర్యం చేయడానికి డ్యాం దిగువన బకెట్ పోర్షన్ నిర్మిస్తారు.ఎగువన ఆల్మట్టి నుండి జూరాలకు మూడు లక్షల 18 వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. జూరాల గేట్ల ద్వారా మూడు లక్షల ఎనిమిది వల 465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 46 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్తుకు 18264 నెట్టెంపాడుకు 750 బీమాకు 1300 కోయిల్ సాగర్ కు 315 ఎడమ కాలువకు 820 కుడికాలు 658. జూరాల ద్వారా మొత్తం మూడు లక్షల 31, 520 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి పూర్తి సామర్థ్యం 1705 క్యూసెక్కులుగా 1691 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. 129.72 టీఎంసీల నీటి నిల్వ ఉండాలి. నారాయణపూర్ రిజర్వాయర్లో ఒక వెయ్యి 615 క్యూసెక్కులు కాగా ప్రస్తుతం 1607 క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది. 37.64 టీఎంసీల సామర్థ్యం కలదు. తుంగభద్ర పూర్తి సామర్థ్యం 163 క్యూసెక్కులు తాజాగా 10 42 క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది.9.66 టీఎంసీల నీటి నిల్వ ఉంది. మరో రెండు రోజులు వరద ఇలాగే కొనసాగితే ఆల్మట్టి నారాయణపూర్ తుంగభద్ర జూరాల రిజర్వాయర్లతో పాటు శ్రీశైలం నాగార్జునసాగర్ రిజర్వాయర్లు గేట్లు తెరుచుకొని వరి తో పాటు మిట్ట పంటలకు సాగునీరు అంది అవకాశాలు ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**సుంకేశులకు భారీగా వరదనీరు**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయానికి సోమవారం కూడా భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి 1.42 లక్షల క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతోంది. దీంతో 28 గేట్లను ఎత్తి 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేస్తున్నట్లు డ్యాం జేఈ రాజు తెలిపారు. 292.00 మీటర్ల నీటి మట్టం ఉన్న డ్యాంలో, ప్రస్తుతం 289.40 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

# జిష్ణుదేవ్‌తో సీఎం రేవంత్ భేటీ

## - గవర్నర్‌గా రావడంపై అభినందనలు

రాధాకృష్ణన్‌కు వీడ్కోలు పలికేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు రాజ్ భవన్‌కు వెళ్లనున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర పండగ బోనాల సందర్భంగా రాధాకృష్ణన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం మె?త్తం పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని మహంకాళి, ఎల్లమ్మతల్లిని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

31న గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ అవుతున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు.

జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 - 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. ఈరాజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 - 2014 వరకూ మినహాయించి) గెలుపొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా.. అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన సీఎంలకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగానూ వ్యవహరించారు. మొత్తం 11 సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈయన పదవీ కాలాన్ని పొడిగించగా.. ఈ ఏడాది జూన్ 30తో పదవీకాలం పూర్తైంది. తాజాగా, ఆయన్ను పుదుచ్చేరి గవర్నర్‌గా నియమించింది.

## నేటి నుంచి రెండో విడత రుణమాఫీ




రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

## సోమేశ్ కు దిగుస్తున్న ఉచ్చు

జీఎస్టీ వసూళ్లలో ఏకంగా రూ.1000 కోట్ల గోల్ మాల్ స్కాం తాజాగా బట్టబయలయ్యిందని చెబుతూ తెలంగాణలో గడచిన పదేళ్లూ స్కామ్‌ల పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనమని టి కాంగ్రెస్ ఎక్స్ ద్వారా ఈ ఆరోపణలు చేసింది. తెలంగాణలో గడచిన పదేళ్లూ 'స్కామిలీ' పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనం' అని ఆరోపించింది.

## మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్

జూలై 31 వరకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 31 వరకు కస్టడీని పొడిగించింది. ఇంతకు ముందు జూలై 12న సీబీఐ విచారిస్తున్న ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు హాజరుపరుచగా.. కస్టడీని ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

# మదనపల్లె ఘటనలో ఎవ్వరినీ ఉపేక్షించం

### సమయం వస్తే పెద్దిరెడ్డి ..జగన్‌లపైనా విచారణ - రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,జూలై 29 (ప్రజా మంటలు):
మదనపల్లె ఘటనలో ఎంతటి వారున్నా శిక్షార్హులేనని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సమయం వస్తే పెద్దిరెడ్డి అయినా.. జగనైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గతంలో కొందరు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన భూములపై సమీక్షిస్తామని.. రూ.కోట్ల విలువ చేసే భూములను లక్షల రూపాయలకే కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ అమరావతిలోని సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'రెవెన్యూ కార్యాలయంలోనే భద్రత లేని పరిస్థితి నెలకొంది. రెవెన్యూశాఖ కార్యదర్శి మూడు రోజులపాటు మదనపల్లెలోనే ఉన్నారు. మదనపల్లె ఘటనపై అధ్యయనం చేసి సీఎంకు నివేదిక ఇచ్చారు. మదనపల్లెలో జరిగిన అన్యాయాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు ఇచ్చారు. ముగ్గురు అధికారుల్ని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చాం' అన్నారు. 'అసైన్డ్ భూముల సమస్యలపైనా రెవెన్యూశాఖ అధ్యయనం చేస్తుంది. ఎన్ని భూములు 22ఏ కింద ఉన్నాయి.. ఎన్ని తొలగించారనేది పరిశీలించాలి. వైకాపా హయాంలో భారీగా భూపందేరాలు చేశారు. వైకాపా హయాంలో ప్రవేటే వ్యక్తులకు భూములు దోచిపెట్టారు. దోచిపెట్టిన భూముల్ని వెనక్కి తీసుకోవడంపై సమీక్ష జరిగింది.భూ సర్వే పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. భూసర్వే ఇబ్బందులను గ్రామసభల్లోనే పరిష్కరించుకోవాలి. జగన్ పేరిట 77లక్షల సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. వాటిని తొలగించేందుకే రూ.15కోట్లు ఖర్చవుతుంది. క్యూఆర్‌కోడ్‌తో కొత్త పాసు పుస్తకాల తయారీ జరుగుతోంది' అని మంత్రి వివరించారు.



# చిత్తూరు జిల్లా వీరప్పన్ పెద్దిరెడ్డి

**అవినీతి సొమ్మును కక్కించాలి**
**అక్రమ ఆస్తులను స్వాధీనం చేయాలి**
**టిడిపి నేత బుద్దా వెంకన్న డిమాండ్**



విజయవాడ,జూలై29 (ప్రజా మంటలు):
చిత్తూరు జిల్లా వీరప్పన్ పెద్దిరెడ్డి అని, అతడి అక్రమ ఆస్తులను అధికారులు జప్తు చేయాలని టీడీపీ నేత బుద్దా వెంకన్న కోరారు. చిత్తూరు జిల్లా వీరప్పన్ అస్తులు మొత్తం అవినీతి మయ మని కాబట్టి కేసులు పెట్టి అరెస్టు చేయాలని బుద్దా వెంకన్న అన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న విరుచుకుపడ్డారు. కొడుకుతో కలిసి పెద్దిరెడ్డి భూకబ్జాలు, అవినీతి, అక్రమా లకు పాల్పడ్డారని ఆరోపించారు. పుంగనూరుకే పరిమితం కాకుండా చిత్తూరు జిల్లా మొత్తం మీద పడి దోచేశారని విమర్శించారు. చంద్ర గిరిని చెవిరెడ్డికి, తిరుపతిని భూమనకు, నగరిని రోజాకు వదిలి.. మిగతా ప్రాంతాలు మొత్తం పెద్దిరెడ్డే దోచుకున్నారని మండిపడ్డారు. విజయవాడలో సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా వీరప్పన్‌గా పెద్దిరెడ్డికి నామకరణం చేస్తున్నామని ఎద్దేవా చేశారు. పెద్దిరెడ్డి దోపిడీకి అడ్డం వస్తున్నారనే చంద్రబాబును ఓడించేందుకు వందల కోట్లు కుప్పంలో ఖర్చు పెట్టారని బుద్దా వెంకన్న దుయ్యబట్టారు. ప్రజల సొమ్మును దోచుకుని.. ఆ సొమ్ముతో ఓడిస్తాననే గుడ్డి నమ్మకంతో చంద్రబాబుపై శపథం చేశారని అన్నారు. కానీ చంద్రబాబును ఓడించడం కాదు కదా.. ఆయన దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సుమోటోగా తీసుకుని ఈడీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఒక కామన్‌మ్యాన్‌గా ఈ దోపిడీపై ఫిర్యాదు చేస్తున్నా.. ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని సీబీఐకి లేఖ రాసి వారి ఆస్తులను జప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. సుజనా చౌదరితో విబేధాలపై కూడా బుద్దా వెంకన్న స్పందించారు. సుజనాతో తనకు ఎటువంటి విభేదాలు లేవని.. కావాలనే ఎవరో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ జిల్లాకు ఇన్‌ఛార్జిగా ఉన్నప్పటి నుంచి ఆయనతో తనకు అనుబంధం ఉందన్నారు. తనను టీడీపీ నగర అధ్యక్షుడిగా చేసింది కూడా సుజనా చౌదరే అని గుర్తుచేసుకున్నారు. ఆనాడు కేశినేని నాని వ్యతిరేకించినా.. సుజనా తనను ప్రోత్సహించారని చెప్పారు. మొన్న పోటీ చేసే ముందు తనకు ఫోన్ చేసి తన అభిప్రాయం కూడా అడిగారని అన్నారు. అటువంటి వ్యక్తితో తనకు విభేదాలు ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు. తన జీవితంలో తను ఆయనతో ఎప్పుడూ గొడవ పడను అని స్పష్టం చేశారు.

## వరదబాధితులకు మంత్రి అండ

**ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్లి సాయం అందచేత**

ఏలూరు, జూలై 29 (ప్రజా మంటలు):
బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లోని గ్రామాలను వరదలు ముంచెత్తాయి. దీంతో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. సరైన ఆహారం, మంచినీరు, విద్యుత్ సదుపాయం లేక ప్రజలు తీవ్రఅవస్థలు పడతున్నారు. పంటలు నీట మునిగి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాధితులను పరామర్శించేందుకు ఏపీ నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు నిర్ణయించుకున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న పశ్చిమ గోదావరి జిల్లా వద్దిపర్రు గ్రామానికి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ ఆయన వెళ్లారు. గుమ్మలూరు- వద్దిపర్రు ప్రధాన రహదారిపై వారం రోజులుగా ఐదు అడుగుల ఎత్తున వరదనీరు చేరడంతో గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో దాదాపు రెండు కిలోమీటర్లు మేర ట్రాక్టర్ నడుపుతూ గ్రామానికి చేరుకుని బాధితులను మంత్రి నిమ్మల పరామర్శించారు. తమ బాధలు స్వయంగా చూసేందుకు మంత్రి రావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. నిమ్మల వారి కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని హామీ ఇచ్చారు.

## మదనపల్లె దస్త్రాల ఘటనపై సమగ్ర విచారణ

**కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్**

కడప,జూలై 29 (ప్రజా మంటలు):
మదనపల్లె దస్త్రాల ఘటనపై విచారణ సాగుతోందని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. కర్నూలు నుంచి మదనపల్లె వెళ్తూ కొద్దిసేపు ఆయన కడపలో ఆగారు. కడప ఎస్పీ హర్షవర్ధన్‌తో ప్రవీణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ' భారీ స్థాయిలో కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. రెవెన్యూ డాక్యుమెంట్లు పరిశీలించాం. కొన్ని ఆధారాలు లభించాయి. అన్ని అంశాలపై కూలంకషంగా దర్యాప్తు చేస్తున్నాం. సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజపై ప్రధాన ఆరోపణలు వచ్చాయి. ఫోరెన్సిక్ సలహాలు తీసుకోవాలని సీఎం సూచించారు. పెద్దిరెడ్డి పీఏకి చెందిన డాక్యుమెంట్లు దొరికినట్లు తెలుస్తోంది' అని డీఐజీ వెల్లడించారు.

# ఆదర్శ పురుసుల పేరుతో పథకాలు

### ఎపి ప్రభుత్వానికి పురంధేశ్వరి కితాబు



విజయవాడ, జూలై 29 (ప్రజా మంటలు):
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలోని ప్రభుత్వ పథకాల పేరు మార్పుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. భావితరాలకు ఆదర్శనీయులైన శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో పథకాలు అమలు చేయడం అభినందనీయమని కొనియాడారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు పురందేశ్వరి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పథకం కింద యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ ఇస్తుంటారు. అయితే ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం మంచి సంప్రదాయానికి పునాదిగా పురందేశ్వరి చెప్పారు. సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహానీయుడని ఆమె కొనియాడారు. ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా పని చేశారని, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థవంతంగా ఆయన బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. ఆయన జీవితం రేపటి పౌరులకు మార్గనిర్దేశం చేస్తుందని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు విద్యావ్యవస్థలోని పథకానికి పెట్టడం మంచి పరిణామం అని అన్నారు. గనన్న గోరుముద్ద పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా పేరు మార్చడాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఏ సమయంలో ఆమె ఇంటికి వెళ్లినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ అని ఎంపీ కొనియాడారు. డొక్కా సీతమ్మ దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలిసేలా చేయడం అభినందనీయం అని అన్నారు. పేదల ఆకలి తీర్చే పథకానికి ఆ మహానీయురాలి పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. గనన్న జగనన్న ఆణిముత్యాలు పథకాన్ని భారతదేశపు మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి దివంగత డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు హర్షించారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం జీవన ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిని కలిగిస్తుందని ఆమె చెప్పారు. మరోవైపు జగనన్న అమ్మఒడిని తల్లికి వందనంగా, మన బడి నాడ-నేడుని మన బడి- మన భవిష్యత్తుగా మార్చారు. అలాగే స్వేచ్ఛ పథకాన్ని బాలిక రక్షగా మార్చడంపైనా ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారని ఎంపీ పురందేశ్వరి అన్నారు.

# అమరావతి కేటాయింపులను గ్రాంట్‌గా మార్చాలి

**15వేల కోట్లను అప్పగా ఇవ్వడం సరికాదు**
**కేంద్రానికి సిపిఐ కార్యాదర్శి రామకృష్ణ సూచన**



అనంతపురం,జూలై 29 (ప్రజా మంటలు):
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన రూ.15వేల కోట్లను గ్రాంట్‌గా మార్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. అమరావతికి ప్రపంచ బ్యాంకు ద్వారా రూ.15వేల కోట్లు ఇప్పించినట్లు కేంద్రం ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారని, ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకొనే శక్తి చంద్రబాబుకు ఉందని ఆయన తెలిపారు. 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, ఏపీజే అబ్దుల్ కలాం పేర్లతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని రామకృష్ణ పేర్కొన్నారు. గతంలో జగనన్న విద్యాకానుక కింద పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ ఇచ్చేవారు. ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకానికి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టడం మంచి విషయం అని రామకృష్ణ అన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు, జగనన్న ఆణిముత్యాలు పథకాన్ని అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారంగా మార్చడం అభినందనీయమని ఆయన అన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ పేరిట ఉన్న పథకాలను గత వైసీపీ ప్రభుత్వం మార్చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ఆ పథకం పేరును కూడా తిరిగి పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుత స్థితిపై శ్వేతపత్రాలు విడుదల చేసినప్పుడు అందులో వాస్తవాలు ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఏపీ ఆర్థిక వనరులు, తక్షణ పరిస్థితిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బంగాళాఖాతంలో అల్పపీడనం సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్ర అవస్థలు పడ్డ బాధితులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల వల్లే కూటమి నేడు అధికారంలోకి వచ్చినట్లు ఆయన చెప్పారు. హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు తప్పకుండా అమలు చేయాల్సిందే అని రామకృష్ణ డిమాండ్ చేశారు. కేంద్రంలో చక్రం తిప్పుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన అంశాల విషయంలో ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలని రామకృష్ణ అన్నారు. శ్రీశైలం, తుంగభద్ర డ్యాంలు నిండాయని, గోదావరి పరవళ్లు తొక్కుతోందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా హంద్రీనీవా ద్వారా నీళ్లు పంప్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 31న రాయలసీమ కరవు పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తారా

**ఇదేం చోద్యం జగన్...సిగ్గుసిగ్గు కాదా**
**ప్రజలను మోసం చేసే బదులు**
**రాజీనామా చేయాలి**
**గతంలో మీరు చేసిన పాపాలే ఇప్పడు**
**వెన్నాడుతున్నాయ్**
**మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల**



అమరావతి,జూలై 29 (ప్రజా మంటలు):
ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని అనడం మీ అజ్ఞానానికి నిదర్శనం అంటూ షర్మిల విమర్శించారు. ఎన్నుకున్న ప్రజలను మోసం చేసే బదులు రాజీనామా చేయలన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. 'సిగ్గు సిగ్గు... జగన్! అసెంబ్లీకి రాకపోవడాన్ని మించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడదని ఎద్దేవా చేశారు. 'మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు జగన్. కానీ మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది' అని షర్మిల ఆక్షేపించారు. సోమవారం నాడు ట్విట్టర్(ఎక్స్ ) వేదికగా షర్మిల స్పందించారు.'జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా..? మీ మూర్ఖత్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నారు. సోషల్ మీడియాలో నన్ను కించపరిచేంత ద్వేషం మీకు ఉంది .. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా..? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా..? అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం! వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించా. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈ రోజు వైఎస్సార్‌కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు' అని షర్మిల ధ్వజమెత్తారు.'అసలు వైసీపీలో వైఎస్సార్ గారిని, విజయమ్మను అవమానించినవారే కదా పెద్ద వాళ్లు. ఇప్పుడు ఉన్నది కేవలం వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారు. కనుక వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే.. మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీరు మాట్లాడుతున్న పక్క రాష్ట్రం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నాం. మరి మీరు రైతులను నిలువునా మోసం చేసింది నిజం కాదా ..? రూ.3 వేల కోట్లతో ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి అన్నారు. రూ.4 వేల కోట్లతో ప్రతి ఏడాది పంట నష్ట పరిహారం అన్నారు. ఇక వైఎస్సార్ జలయజ్ఞం పథకానికి తూట్లు పొడిచారు. మద్యపాన నిషేధం అని దగా చేశారు. మీ కంటే మోసగాళ్లు.. విశ్వసనీయత కోల్పోయిన వాళ్లు ఉంటారా..? మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువు అణువునా పిరికితనంతో మీరు బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, వైఎస్సార్ వ్యతిరేకించిన బీజేపీకి తాకట్టుపెట్టారు! మీ అహంకారమే మీ పతనానికి కారణం' అని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

# సింగరేణిపై తీర్మానం చేయండి

**సిపిఎం నేత తమ్మినేని డిమాండ్**



బెల్లంపల్లి,జూలై 29 (ప్రజా మంటలు):
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణి పరిరోణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో దిల్లీలో ధర్నా చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను ప్రారంభించారు. ప్రైవేటీకరణకు మద్దతు ప్రకటించడంలో కాంగ్రెస్, భాజపా, భారాస ఒకటేనని విమర్శించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకం కానప్పుడు శాసనసభలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు తీర్మానం చేయలేదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ దేశానికి చాలా నష్టమని చెప్పారు. 900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు వున్నాయని, కేవలం 175కోట్ల టన్నుల బొగ్గును వెలికి తీశారని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒకే వేదికపై కూర్చొని వేలం లేదంటూనే ఆ ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని చెప్పారు. ప్రజలంతా ముందుకు వచ్చి సింగరేణిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, చుక్క రాములు, భూపాల్, జిల్లా కార్యదర్శి సంకే రవి పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

## మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం

## స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్



హైదరాబాద్,జూలై29 (ప్రజామంటలు): కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విసయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్‌తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిందని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉండరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరోమాట లేకుండా ఖండించేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడుపోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పుడు స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో చేరికలు వెనక్కి పోయాయని కూడా అంటున్నారు.






## పిల్లల బంతి

పిల్లలందరూ ఫాలో మంటూ వాకిట్లో ఆడుకుంటున్నారు. ఒకళ్ళా ఇద్దరా! డజను మంది ఉంటారు.
ఆ పిల్లల అమ్మలూ నాన్నలూ అందరూ ఇంట్లో కాస్త ఆందోళనగా ఉన్నారు.
ఇంటి పెద్ద కోదండరామయ్యకి ఆరోగ్యం ఏమీ బాగా లేదు. అందుకే ఆయన పిల్లలు, తమ సంతానంతో సహా వచ్చేసారు. ఎండా కాలం సెలవలుకూడా కలిసి వచ్చేయి.

కోడలు దుర్గకి వంటింటి పనితో తీరికే ఉండటం లేదు. అత్తగారు సుబ్బలక్ష్మి భర్త మంచం దగ్గర నించీ కదలటం లేదు. తోటి కోడలు సత్యలక్ష్మి ఆమెకి చాలా సహాయ పడుతున్నాది.
ముఖ్యంగా పిల్లలందరికీ కాస్త ఎక్కువ పాలల్లో కొంచెం డికాషన్ వేసి పొద్దుట ఇవ్వడం మధ్యాహ్నం , రాత్రి అన్నాలు పెట్టడం, అందరికీ వరసగా బొంతలో చిన్న పరుపులో వేసి పడుకో పెట్టడం. ఇవే పెద్ద పెద్ద పనులు.
పొద్దుట పదకొండు అయి ఉంటుంది. గేట్ చప్పుడయితే నారాయణ ( పెద్దకొడుకు) తొంగి చూసేడు. అతని మేనమామ సన్యాసి రావు, అత్త రామలక్ష్మి వస్తున్నారు. అత్త చేతిలో చిన్న బట్టల సంచీ ఉన్నాది. మామ చేతిలొ బత్తాయి పళ్ల బుట్ట.
ఇద్దరూ లోపలకి వచ్చేరు. “రా మావా! అమ్మా, మావా, అత్తా వచ్చేరు” అంటూ లోపలకి వెళ్ళేడు. ఈ మావయ్య సదా గంభీరంగా ఉంటాడు. అయినా అతని కబుర్లు చెప్పుకొని తామంతా తెగ నవ్వుతారు.

కారణం ఏదీ ఉండదు. అతని అతి మంచితనం, ప్రతీదీ కలగ జేసుకొని సలహాలివ్వడం అవొచ్చు. సన్యాసిరావు తిన్నగా బావ పడుకున్న గదిలోకి వెళ్ళేడు. సుబ్బలక్ష్మి తమ్ముడిని చూసి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది. అతను అక్కవేపు చూసి ఏడవొద్దని సైగ చేసేడు. బావ నుదుటి మీదా మెడమీదా చెయ్యి వేసి చూసేడు. చెయ్యి నాడి పట్టుకొని చూస్తూ కాసేపు కళ్ళు మూసుకున్నాడు.

నారాయణని గది బయటికి రమ్మని సైగ చేసేడు. ఆత్రుతగా సుబ్బలక్ష్మి కూడా తనని పిలవక పోయినా బయటకి వచ్చింది. మావయ్య వచ్చేడని నారాయణ తమ్ముళ్లూ, మంచినీళ్ళ గ్లాసుతో దుర్గా అక్కడకి వచ్చేరు. సన్యాసిరావు దుర్గ పక్క చూసి గంభీరంగా “ అమ్మాయ్! గమ్మున పిల్లల బంతి వేసీ” అన్నాడు.

సుబ్బలక్ష్మి ఉలిక్కిపడింది. దుర్గ అయోమయంగా చూసింది.“ అదేనమ్మా! ఎందుకయినా మంచిది, పిల్లలకి గబగబా భోజనాలు పెట్టీ” అంటూ బత్తాయి పళ్ళబుట్ట పక్కచూసి నిట్టూర్చేడు.
--------
“ఆ తరవాత మీ తాతగారు ఏడాది పైనే బతికేరు” దుర్గ ఆనాటి సంగతులు చెప్తుంటే ఆమె పిల్లలు పక పకా నవ్వడం మొదలెట్టేరు.
అంతా వింటూ నారాయణ,
“ భడవల్లారా! మీరందరూ ఆకలికి మాడతారని మా మావ ఆ మంచి సలహా ఇచ్చేడు తెలుసా” అంటూ ఉంటే ఏ చిన్న మాటకయినా నవ్వే వయసులో ఉన్న పిల్లలు మళ్ళీ నవ్వేరు.

-మంగు కృష్ణకుమారి.
9553586346

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

**నేటినుంచి లక్షన్నర రుణాల జమ**

**ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ**

**సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ**

హైదరాబాద్,జూలై29 (ప్రజామంటలు): ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు.
రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# మోడీ చెప్పే ..వికసిత భారత్ సాధ్యమా !

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్‌కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్‌లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్‌లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరోన్స్‌లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢిల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు.

-ఎడిటర్



## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని పిలుపు

రాయికల్ జూలై 29 (ప్రజామంటలు):
రాయికల్ పట్టణ కేంద్రము సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన పునర్నిర్మాణంలో భాగంగా ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన బలోపేతం చెయ్యాలని, ప్రతి గ్రామంలో జండా గద్దెలు నిర్మించి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నక్క సతీష్ మాదిగ, కో కన్వీనర్ పోడేటి సునీల్, జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాపురపు నరసన్న, పాలెపు బాలరాజు, పడిగెల నరసింహ,చిలుముల శ్రీనివాస్,పాలెపు గణేష్, మారంపెల్లి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య వాహనాలు, సిబ్బంది విధుల పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):
పారిశుధ్య నిర్వహణ పనులను, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పరిశీలించారు. జగిత్యాల పట్టణ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుధ్య నిర్వహణ పనులు పరిశీలించారు. ముందుగా మున్సిపల్ వాహనాలను పరిశీలించి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లుతో మాట్లాడారు. వాహనాల సంఖ్య ఎంత, చెత్త సేకరణపై మరమ్మతులకు గురైన వాహనాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ పరిశీలించారు. ప్రతి కార్మికుడి హాజరు నమోదు తప్పనిరిగా చేయాలన్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ పరిశీలించి కార్మికుల హాజరు పట్టిక పరిశీలించారు. పారిశుధ్య వాహనాలకు మరమ్మత్తులు ఉంటే వెంటనే తమ పై అధికారులకు తెలిపి మరమ్మత్తులు చేయవలసిందిగా సూచించారు. వాహనాలను తమ సొంత వాహనాలు లాగా చూసుకొని విధులకు ఆటంకం కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులున్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### బిజెపి ఓబీసీ మోర్చా మండల్ కార్యదర్శి నడిగోటు కిరణ్



చిగురుమామిడి జూలై 29 (ప్రజామంటలు):
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి నడిగోట్టు కిరణ్ ఇందుర్తి లో సోమవారం బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని బిజెపి ఓబీసీ మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం అన్నారు. రైతులను 2లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీ పథకం విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా. రుణమాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రోజు రైతులు అపరాదుల్లా తలవంచుకోవాల్సి వస్తుందని. కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు అందిస్తాం అన్న ఆర్థిక తోడ్పాటు విషయంలో ప్రభుత్వం ఇంకా నోరు మెదపకపోవడం . గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా అమలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కారు నేటికీ ఆదిశగా కార్యాచరణ చేయకపోవడం శోచనీయం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీలను ఏటువంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో కన్నం శ్రీనివాస్, తాళ్ళ వంశీ కృష్ణ, నాము సంతోష్ , శ్రీరాముల లక్ష్మణ్, శ్రీను, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సేవా సంఘము, జగిత్యాల ఎన్నికలలో సహాయ కార్యదర్శి పదవికి నామినేషన్ వేసిన ఆకుబత్తిని జయంత్ నేత. నామినేషన్ పత్రాలు స్వీకరించిన ఎన్నికల అధికారి కొక్కుల రాజేశ్.

## బీఆర్ఎస్ నేత రావెల రవి కి మాతృవియోగం

జనగామ జూలై 29 (ప్రజామంటలు):



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దిశా కమిటీ మాజీ సభ్యుడు, పార్టీ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి తల్లి పద్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతిపై స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రావెల రవిని ఫోన్లో పరామర్శించి ధైర్యం చెప్పారు. పద్మ మృతదేహానికి జనగామ మునిసిపల్ చైర్పర్సన్ పోకల జములింగయ్య, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు.

## సీపీఎం పట్టణ నాయకుడు 'బొల్లం దాసు' ప్రథమ వర్ధంతి



జనగామ జూలై 29 (ప్రజామంటలు): జనగామ పట్టణంలోని ఏసీ రెడ్డి నగర్ సీపీఎం నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పూలమాల వేశారు. బొల్లం దాసు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఎర్ర డానియల్, కల్లెపు కుమార్, దేవరకొండ శేఖర్, బిచ్చాల కొమురయ్య, జోగు ప్రణయ్ పాల్గొన్నారు.



జగిత్యాల మోచి బజార్ ప్రాంతంలో నూతన ఫ్రీజర్ రిఫ్రిజిరేటర్ రిపేర్, సర్వీసింగ్ షాప్ ను మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బొట్ల జగదీశ్, తోట మల్లికార్జున్, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

## ఆగస్ట్ 11న జగిత్యాల పద్మశాలి సేవా సంఘ ఎన్నికలు

### నేటితో ముగిసిన నామినేషన్లు

జగిత్యాల జూలై 29 (ప్రజామంటలు):




జగిత్యాల పద్మశాలి సేవా సంఘ ఎన్నికలు (ఆగస్ట్ 2024- ఆగస్ట్ 26) ఎన్నికలలో అధ్యక్ష పదవికి అనుమల్ల రమేష్, తాటిపాముల వినోద్ కుమార్, బోగ గంగాధర్ చిన్న (జి.ఆర్.), సిరిపురం జితెంధర్ (జె.డి.), నలుగురు పోటీ పడుచుండగా ప్రధాన కార్యదర్శి పదవికి ద్విముఖ పోటీ కాగా గాదాసు రాజెంధర్ మరియు సిరిపురం మహెంధర్ నాథ్ పోటీలో ఉన్నారు. ఉపాధ్యక్షులుగా నలుగురు, సహాయ కార్యదర్శి కి ఆరుగురు, కోశాధికారి కి నలుగురు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆరుగురు డైరెక్టర్లకు గాను పన్నెండు మంది బరిలో ఉండగా వీరిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. పురుషులు ఇదివరకు 3,564 ఓటర్లుండగా కొత్తగా 127 ఓటర్లు చేరగా పురుషులు మొత్తం 3,691, స్త్రీలు ఇదివరకు 1,508 ఓటర్లుండగా కొత్తగా 71 మంది ఓటర్లు చేరగా మొత్తం 1,579 స్త్రీలు కాగా మొత్తం 5,270 ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.



## కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

వేలేరు జూలై 29 (ప్రజామంటలు):
వేలేరు మండలంలోని పీచర శివారులో ఉన్న వెంకట శ్రీ స్టోన్ క్రషర్లో వేలేరు పీహెచ్సీ డాక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సోమవారం కార్మికులకు బీపీ, షుగర్, వైరల్ ఫీవర్, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలో వారికి అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవికిరణ్ రెడ్డి. వైద్య సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## విమర్శలకే సరిపోతున్న సమావేశాలు

### సమస్యల ప్రస్తావనకు ఛాన్స్ లేదన్న కాటిపల్లి

హైదరాబాద్,జూలై 29 (ప్రజామంటలు):
శాసనసభ తీరు చూస్తుంటే.. విమర్శలు, ప్రతి విమర్శలకే సరిపోతోందని కామారెడ్డి భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి వ్యాఖ్యానించారు. సీనియర్ సభ్యులను చూసి కొత్తవాళ్లు నేర్చుకునేలా ఉండాలన్నారు. శాసనసభలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు ట్రాన్స్ఫార్మర్లు కోరితే ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప.. ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు స్థలమా అని ఆలోచించకుండా విద్యుత్ లైన్లు వేశారని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. విద్యుత్ అక్రమాలపై శాసనసభ కమిటీ ద్వారా విచారణ జరిపించాలన్నారు. సభ్యులంతా సభలో హుందాగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పక్కన పెట్టి, వ్యక్తిగత దూషలు చేయడం మంచిది కాదని అన్నారు.

## బొగల జలపాతం వద్ద జలకళ

### బారీగా తరలి వస్తున్న పర్యాటకులు



ములుగ,జూలై 29(ప్రజామంటలు):
తెలంగాణ 'నయాగార'గా గుర్తింపు పొందిన అందాల బొగత జలపాతం జలకళను సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వానలతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ములుగు (ఓబ్గీ÷బీణబీ) జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలో ఉన్న బొగత జలపాతానికి వరద పోటెత్తింది. జలపాతానికి భారీగా నీరు వస్తుండటంతో జలసవ్వడులను చూడటానికి పర్యాటకులు క్యూకడుతున్నారు. ప్రకృతి సోయగాలను తిలకించి మైమరచిపోతున్నారు. కాగా, వరద ఉధృతితో ఇటీవల బీటెక్ విద్యార్థి నీటిలో మునిగి మృతి చెందడంతో సందర్శనను నిలిపివేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల అనంతరం బొగత జలపాతం సందర్శన నిన్న తిరిగి ప్రారంభమైంది. దీంతో పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చి సందడి చేశారు.



## ఆలోచన..

తరతరాల ముందు తరాల
మున్ముందు తరాల అంతరాల...
ఆవిష్కరణల స్వరూపాల
బింబాలు ప్రతిబింబాలు...
ప్రస్ఫుటమయ్యే స్వరూపం
"ఆలోచన"...
మనసులోకలిగే భావాలకు
అభిప్రాయాలకు హేతువు...
హేతుబద్ధము అవునో-కాదో
నిర్ణయించి అమలుచేసేది
మంచి-చెడులకు
ప్రేమకు-విరహానికి...
విశ్వాసానికి అవిశ్వాసానికి
నీతికి-అవినీతికి...
భక్తికి-ముక్తికి
రాజకీయ కుటిలనీతి చర్యలకు..
దుర్మార్గాలకు దుశ్చర్యలకు
హత్యలకు మానభంగాలకు
జీవితాన జరిగే ప్రతి చర్యకు
కష్టాలకు...కన్నీళ్లకు..
దేనికయినా....దేనికయినా.
మూలం..మన "ఆలోచన" కదా..
ఆలోచనల సమగ్ర స్వరూపమే
మనం నడయాడే జీవితం..
ఈ.. ఆలోచన కొరవడితే
అన్ని అనర్థాలే కదా..
మనం మన గమ్యాన్ని
నిర్దేశించుకుంటు...
ఆలోచనలను సరిచేసుకుంటు
అవరోధాలను ఎదుర్కొంటు..
ధైర్యంగా ముందుకు నడిపించేదే
కదా.."మంచి ఆలోచన"..
ఇలాంటి..ఆలోచన చేద్దాం
అందరికి ఆదర్శంగా ఉందాం..
మంచి ఆలోచనలతో
ముందుకు మున్ముందుకు సాగుదాం..
భావితరాలకు బాధ్యతగా ఉందాం

రచన:
లగిసెట్టి ప్రభాకర్
జనగామజి
9441700316

## సకాలంలో జీతాలు చెల్లించాలి

### పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

యాదాద్రి భువనగిరి, జూలై 29(ప్రజామంటలు):
హక్కుల సాధన కోనం పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనబాట పట్టారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం, పెండింగ్లో ఉన్న 3 నెలల జీతం వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ సోమవారం పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో భువనగిరి జిల్లా హాస్పిటల్లో పారిశుద్ధ్య సేవలు నిలిచిపోయాయి. జీవో నెంబర్ 60 ప్రకార వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ అందరికి వర్తింప చేయాలని ఏఐటీయూసీఆధ్వర్యంలో శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని కానీ భువన గిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేసి ఇవ్వని వారికి వెంటనే ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేసి 3 షిఫ్ట్ లు వెంటనే అమలు చేయాలన్నారు. సంవత్సర కాలంగా తక్కువ ఇచ్చిన వేతనం వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామిలు నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సుంకేశులకు భారీగా వరదనీరు

గద్వాల,జూలై 29(ప్రజామంటలు):



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయానికి సోమవారం కూడా భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి 1.42 లక్షల క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతోంది. దీంతో 28 గేట్లను ఎత్తి 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేస్తున్నట్లు డ్యాం జేఈ రాజు తెలిపారు. 292.00 మీటర్ల నీటి మట్టం ఉన్న డ్యాంలో, ప్రస్తుతం 289.40 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

# పోలీస్‌స్టేషన్లు మామూళ్ల వసూళ్లు ఆపండి



- హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం
- పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది?
- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్ (ప్రజా మంటలు):

తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఇదే విషయంపై అసెంబ్లీలో హరీష్ రావు, నేను మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రులు చెబుతున్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు అయ్యాయి. ఇంటి ముందు నిల్చున్న వారిని కొట్టడం కాదు. నేరస్తులను, దొంగలపై ప్రతాపం చూపించండి. నేరస్థులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ పోలీసుల పని కానీ, వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద, అది కూడా ఇంటి ముందు నిల్చున్న వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ, పగటి పూట పడుకుంటున్నారా. అందుకే నగరంలో పగటిపూట హత్యలు జరుగుతున్నాయని' అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది. నగరంలో ఎటు చూసినా నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ పై ఆరోపణలు చేయగా, అంతా ఓకే అని చెబుతున్నారు. మంత్రి అలాంటిదేమీ లేదని చెప్పిన మరుసటి రోజే నగరంలో మూడు హత్యలు జరిగాయంటే ఏమని అర్థం చేసుకోవాలి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం సమస్య వస్తే, బయటకు వస్తే పోలీసులు కొడుతున్నారు. కొట్టారని బయటకు రాకుండా ఇంట్లోనే కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు అయితే అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తారు, వారిపై సైతం వివరాలు కనుక్కోకుండా లాఠీ ఛార్జ్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపణలు చేశారు.

# ఢిల్లీ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం..

## సుప్రీంలో విద్యార్థుల పిటిషన్

## - ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):



ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.


రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌కడ్ ఆవేదన

దిల్లీలోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో శనివారం జరిగిన దుర్ఘటనపై రాజ్యసభలో స్వల్ప సమయం చర్చకు వచ్చింది. సభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. 'ఎప్పుడు న్యూస్ పేపర్ చదువుదామని తెరిచినా రెండు పేజీలు ఈ సంస్థల ప్రకటనలే ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ సముచితమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై అన్ని పక్షాలతో కలిపి ఇన్-ఛాంబర్ మీటింగ్ ఏర్పాటుచేయాలని ఆయన నిర్ణయించినట్లు వెల్లడించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తానియా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. ప్రమాదం జరిగిన మూడంతస్తుల భవనం సెల్లార్‌ను స్టోర్ రూమ్, పార్కింగుకు కేటాయిస్తామని ప్రణాళికలో చూపించి గ్రంథాలయంగా ఉపయోగిస్తున్నట్లు తేలిందని పోలీసులు పేర్కొన్నారు. అక్రమంగా నడిపిస్తున్న 13 కోచింగ్ సెంటర్లకు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీల్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడం వల్లే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

# చైనాతో సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం

- మూడో దేశం ప్రమేయం కోరుకోవడం లేదు
- జపాన్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

టోక్యో (ప్రజా మంటలు):



భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రస్తావించారు. అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రకంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాల వైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో తన భేటీని జైశంకర్ గుర్తుచేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

# సీఎం రేవంత్‌వి సత్యదూరమైన వ్యాఖ్యలు

## - ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్ (ప్రజా మంటలు):

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అంశంపై మేము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చాము. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తాం. నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారు అని హరీశ్‌రావు తెలిపారు. పోతిరెడ్డిపాడుపై వైఎస్ హయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మాపై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డిపాడుపై జీవో రాకముందే మేము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాము. మేము రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణం. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారు..? కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఆర్ఎస్ ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారు.. ఇప్పుడేం చేస్తున్నారు.. అన్నీ ద్వంద్వ ప్రమాణాలే. రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్ధపు అంశాలతో సభను తప్పుదోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్దాలను ఎండగట్టాలి. రుణమాఫీపై రేవంత్‌ది గోబెల్స్ ప్రచారం. రూ. 31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని చెప్పి చివరకు రూ. 25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# కమర్షియల్ ట్యాక్స్ స్కామ్

## అసెంబ్లీలో చర్చించనున్న ప్రభుత్వం

హైదరాబాద్ (ప్రజా మంటలు):

కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్‌కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్‌లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేసు ÷ల్ అయ్యింది. న్పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్‌లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ధి పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్‌లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120ః ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

# ఎపి ఉద్యోగులకు శుభవార్త

## హెచ్ఆర్ఏ 24 శాతం పెంపు

అమరావతి,జూలై 29(ప్రజామంటలు):

ఏపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయం ఉద్యోగులకు హెచ్ఆర్ఏను పెంచాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం 16 శాతంగా ఉన్న హెచ్ఆర్ఏను 24 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మొత్తం రూ.25 వేలకు మించకుండా వర్తింపచేయాలని నిర్ణయించగా.. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 12వ పీఆర్సీ సిఫారసులు ఇంకా రానందున.. 2025 జూన్ వరకూ హెచ్ఆర్ఏ అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ ప్రమాదం

## వరదనీటి ప్రమాదం ఫోటోలు వైరల్

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):

సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే ప్రమాదానికి ముందు తీసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారుతోంది. వీడియోలో వరద నీరు బేస్‌మెంట్‌లోకి ప్రవేశించడంతో లోపల ఉన్న విద్యార్థులు నీటిలో నుంచి మెట్ల మీదుగా బయటకు వస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. లోపల ఉన్న విద్యార్థులు త్వరగా బయటకు రావాలంటూ ఓ వ్యక్తి చెప్తూ ఇంకెవరయినా లోపల ఉన్నారా అని ఆరా తీస్తున్నట్లుగా వీడియోలో వినిపిస్తుంది. అయితే మృతి చెందిన విద్యార్థులు బయటకు వచ్చేలోపే వరద చుట్టిముట్టి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఇలా చట్ట విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్టడీ సెంటర్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో దిల్లీలో అక్రమంగా నడిపిస్తున్న కోచింగ్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. అక్రమంగా నడిపిస్తున్న 13 కోచింగ్ సెంటర్లకు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీల్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడం వల్లే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తాన్యా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌లను అరెస్టు చేసి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ప్రమాదం జరిగిన మూడంతస్తుల భవనం సెల్లార్‌ను స్టోర్ రూమ్, పార్కింగుకు కేటాయిస్తామని ప్రణాళికలో చూపించి గ్రంథాలయంగా ఉపయోగిస్తున్నట్లు తేలిందని పోలీసులు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో 18 మందికి పైగా విద్యార్థులు అందులో ఉన్నట్లు తెలిపారు. సెల్లార్‌లో మురుగునీరు బయటకు వెళ్లే వ్యవస్థ కూడా లేదన్నారు.

# ఢిల్లీలో అక్రమ కట్టడాలపై బుల్‌డోజర్లు

## ముగ్గురు విద్యార్థుల దుర్మరణంతో చర్యలు

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):

కాలువలకు అడ్డంగా ఉన్న అక్రమ కట్టడాలపై దిల్లీ ప్రభుత్వం బుల్డోజర్ చర్యలు చేపట్టింది. దేశ రాజధానిలోని రావూస్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో వరద నీరు పోటెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో డ్రైనేజీలను, కాలువలను ఆక్రమిస్తూ, వాటికి అడ్డంగా నిర్మించిన కట్టడాలను, పాత్‌వేలను బుల్డోజర్‌తో కూల్చివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల వరద నీరు డ్రైనేజీలోకి వెళ్లకుండా రహదారులపై నిలుస్తుందని తెలిపారు. భారీగా వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రమాదాలను నివారించడానికి ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బుల్డోజర్ చర్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుండడంతో నెటిజన్లు మున్సిపల్ అధికారులను విమర్శిస్తున్నారు. 'ఈ పనులేవో ముందే చేస్తే విద్యార్థుల ప్రాణాలు పోయేవి కావు కదా.. ఏమైనా జరిగితేనే మీ కళ్లు తెరుచుకుంటాయా?' అంటూ ఓ నెటిజన్ ప్రశ్నించారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. 'డ్రైనేజీ సమస్యలపై ఇంత ఆలస్యంగా చర్యలు తీసుకుంటారా?.. ఇవన్నీ ఏదో పేరు కోసం చేస్తున్న చర్యలు.. కొద్ది రోజులు పోతే మళ్లీ సమస్యలు పునరావృతం అవుతాయి' అంటూ విమర్శించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తాన్యా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. దీంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కోచింగ్ సెంటర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలియజేశామని, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# కోచింగ్ సెంటర్ దుర్ఘటపై లోక్‌సభలో చర్చ

## ప్రభుత్వం చర్యలను ప్రశ్నించిన కాంగ్రెస్ నేత వేణుగోపాల్

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):



దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటన లోక్‌సభ లో చర్చకు వచ్చింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసిన విపక్షాలు.. కోచింగ్ సెంటర్ల మాఫియాపై మోదీ సర్కార్ చర్యలు తీసుకుంటుందా? అని ప్రశ్నించాయి. ఇందుకు స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేరుగా సమాధానం చెప్పలేదు. ప్రశ్నోత్తరాల సమయంలో ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కేసీ వేణుగోపాల్ ప్రస్తావించారు. ముగ్గురు విద్యార్థుల మరణానికి కారణమైన భవనాన్ని చట్టపరమైన అనుమతి తీసుకోకుండానే నిర్మించారని.. ఇలా నగరంలో తిష్ఠ వేసిన కోచింగ్ సెంటర్ల మాఫియాలపై కేంద్రం చర్యలు చేపడుతుందా? అని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్.. దేశంలోని ఐఐటీలు, ఐఐఎంల వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో 2018-22 మధ్యకాలంలో 80 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష ఇందుకు ప్రధాన కారణం అని విద్యాశాఖ ఇటీవల లిఖితపూర్వక సమాధానం ఇచ్చిందన్నారు. కోచింగ్ సెంటర్ల నియంత్రణపై కేంద్రం ఈ ఏడాది జనవరిలో మార్గదర్శకాలు జారీ చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. అయితే.. ప్రస్తుతం సంబంధం లేని ప్రశ్నను సభ్యుడు లేవనెత్తారని పేర్కొన్న ఆయన.. స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. 'కానీ, సభకు ఓ హామీనైతే ఇవ్వాలనుకుంటున్నా. విద్యార్థులంతా పాఠశాల, కోచింగ్ సెంటర్లలో చదువుతున్నప్పటికీ మొత్తం సామాజిక, మానసిక రక్షణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియ జేస్తున్నా. అందుకే కోచింగ్ సెంటర్లకు మార్గదర్శకాలను జారీ చేశాం. అయితే.. రక్షణ విషయానికొస్తే ఇది సామాజిక, మానసిక సమస్య. దీనిపై మనమంతా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఆరోపణలు, సమాధానాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించలేం అని పేర్కొన్నారు. కాగా.. ఇటీవల దిల్లీలోని ఓ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిపై విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు.

# పొలాలకు మీటర్లు పెట్టాలని చెప్పలేదు

**ఇందుకోసం 30వేల కోట్లు వదులుకున్నాం**

**విద్యుత్ స్థాపక శక్తిని పెంచిన ఘనత మాదే**

**నిజంగానే కెసిఆర్ సత్యహరిశ్చంద్రుడే**

**అసెంబ్లీలో మాజీ మమంత్ర సమర్థన**

**విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టారన్న రాజగోపాల్ రెడ్డి**

హైదరాబాద్, (ప్రజామంటలు):

రైతుల పొలాల్లో మీటర్లు పెట్టడానికి కేసీఆర్ ఒప్పుకోలేదని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే రూ.30 వేల కోట్లను కూడా వదులుకున్నట్లు తెలిపారు. విద్యుత్ మీటర్లపై సీఎం ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్, ఉదయ్ స్కీమ్ గురించే మాట్లాడుకున్నారని చెప్పారు. 2014కి ముందు మాత్రమే కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరిగింది. భారాస ప్రభుత్వంలో కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరగలేదు. పదేళ్ల భారాస పాలనలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం పెరిగింది. 2014లో రాష్ట్రంలో వ్యక్తిగత విద్యుత్ వినియోగం 1,196 కిలో వాట్లు. 2024లోఇది 2,349 కిలో వాట్లకు చేరింది. మా ప్రభుత్వంలోనే విద్యుత్ వినియోగం పెరిగింది. రూ.90 వేల కోట్లు పెట్టి విద్యుత్ సరఫరాను బలోపేతం చేశాం. వినియోగం ఆధారంగానే విభజన సమయంలో రాష్ట్రానికి విద్యుత్‌ను కేటాయించారు. రూ.24 వేల కోట్ల అప్పుతో విద్యుత్ రంగం మా చేతికి వచ్చింది. అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా చేయాలి? అప్పులు చేయకుండా నోట్లు ముద్రించాలా? అప్పులు చేస్తున్నామని అసెంబ్లీలో కేసీఆర్ ఆనాడే చెప్పారు. ఏదో కొత్త విషయం చెప్పినట్లు ఇప్పుడు పదేపదే అప్పులు చేశారు అంటున్నారు' అని జగదీశ్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముమ్మాటికీ సత్యహరిశ్చంద్రుడే అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు అని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సత్యహరిశ్చంద్రులు అయితే ఎందుకు విద్యుత్ జ్యుడిషియల్ కమిషన్‌కు అడ్డు వస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జగదీశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగతనం దొరికిపోయింది కాబట్టే రేవంత్ రెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని జగదీశ్ రెడ్డి నిలదీశారు. మా అధినేత కేసీఆర్ హరిశ్చంద్రుడే. రేవంత్ రెడ్డిలా సంచులు మోసే చంద్రుడు కాదు.. చంద్రుడికి సంచులు మోసి జైలుకు పోయింది రేవంత్ రెడ్డినే అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. నేను విద్యుత్ విషయంలో నిజనిజాలు మాట్లాడుతుంటే.. రేవంత్ రెడ్డినే వడివడిగా సభలోకి వచ్చి నాకు అడ్డు తగిలారు. సీఎం సభలో అడుగు పెట్టగానే తప్పుదోవ పట్టింది. కేసీఆర్ కాలు గోటికి మీరు సరిపోతారా..? కేసీఆర్ గురించి మాట్లాడింది రికార్డుల నుంచి తొలగించండి.. సభను హుందాగా నడిపించాలి. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల మీరు ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్లు అని జగదీశ్ రెడ్డి అధికారపక్షాన్ని నిలదీశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు



ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ఎ÷–లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ఎ÷–లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?' అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.

# గన్నవరం నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కోరిన ఎంపి కేశినేని**

న్యూఢిల్లీ,జూలై29 (ప్రజా మంటలు):



గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభించాల్సిందిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్రమంత్రిని కోరారు. ఈ మేరకుకేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడితో కేశినేని చిన్ని భేటీ అయ్యారు. పార్లమెంటులో రామ్మోహన్ నాయుడిని కలిసిన చిన్ని వినతిపత్రం అందజేశారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుండి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని ఎంపీ కేశినేని శివనాథ్.. రామ్మోహన్ నాయుడిని అభ్యర్థించారు. ఇండిగో సంస్థ సర్వే చేసిన ఈ మార్గాల్లో విమాన సర్వీసులు తక్షణం ప్రారంభించేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఆయన అభ్యర్థనపై రామ్మోహన్ నాయుడు సైతం సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కింజరపు రామ్మోహన్ నాయుడుకి లిఖిత పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టడం రాష్ట్రానికి కలిసొచ్చే అంశం. రాష్ట్రంలో విమానయాన రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఇప్పటికే రామ్మోహన్ నాయుడు తెలిపారు. మరోవైపు విజయవాడ ఎంపీగా విజయం సాధించిన తర్వాత కేశినేని చిన్ని సైతం తన జిల్లా కోసం శ్రమిస్తున్నారు. జిల్లాను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని తపిస్తున్నారు. ఈక్రమంలోనే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభింపజేసేందుకు కృషి చేస్తున్నారు. కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలుమార్లు హస్తినకు వెళ్లిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి బాగానే నిధులు రాబట్టగలిగారు. ఈ క్రమంలోనే పార్టీకి కేంద్ర మంత్రి పదవులను కూడా తీసుకొచ్చారు. కేంద్రం సపోర్టుతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే గన్నవరం ఎయిర్‌పోర్టు దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభిస్తే బాగుంటుందని యోచిస్తున్నారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుంచి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని రామ్మోహన్ నాయుడిని కేశినేని చిన్ని కోరారు. ఇది కానీ జరిగితే గన్నవరం ఎయిర్‌పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# ఢిల్లీ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

**సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు**

**ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం**

న్యూఢిల్లీ,జూలై29 (ప్రజా మంటలు):

ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో–ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

# విద్యుత్‌పై వాడీవేడీ చర్చ

**జగదీశ్ రెడ్డి హత్య కేసులో నిందితుడు**

**మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలతో మండిపాటు**

హైదరాబాద్, (ప్రజామంటలు):



శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు అని రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నాడో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నాడు. నాకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుంది. తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయాం. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది చేసుకంటున్నాడు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. నేను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. నేను ఎక్కడా తప్పు మాట్లాడలేదు. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మూడింటింలో కోర్టు నిర్దోషిగా తేల్చింది. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు లేనే లేవు. పెట్రోల్ బంక్ దొంగతనం కేసు, మిర్యాలగూడ కేసు మీద హౌస్ కమిటీ వేయండి.. ఒక్క కేసు నా మీద ఉన్న ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను. నిరూపించకపోతే సీఎం, మంత్రి కూడా ముక్కునేలకు రాసి రాజీనామా చేయాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గురుపూర్ణిమ సందర్భగా షిరిడికి భారీగా ఆదాయం

షిరిడి,జూలై29 (ప్రజామంటలు):

మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఇటీవల భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీగా ఆదాయం సమకూరింది. గురుపూర్ణిమకు ఎక్కడెక్కడి నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. సాయిబాబాను సుమారు 4లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారని షిర్డీ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గాడిల్కర్ వెల్లడించారు. భక్తుల నుంచి సాయిబాబా ఆలయానికి దాదాపు రూ. 6.25 కోట్ల విరాళాలు వచ్చాయన్నారు. వీటిలో రూ.1.20 కోట్ల డొనేషన్లను సాయి మందిరంలోని కౌంటర్‌లో, రూ.2.53 కోట్ల డొనేషన్లను హుండీ ద్వారా సాయి భక్తులు అందించారని ఆయన తెలిపారు. మరో రూ.1.95 కోట్లను ఆన్‌లైన్, చెక్కులు, డీడీ ద్వారా భక్తులు సాయిబాబా ఆలయానికి ఇచ్చారని గోరక్ష్ గాడిల్కర్ చెప్పారు. రూ.8 లక్షలు విలువైన బంగారం, రూ.2.70 లక్షలు విలువైన 5 కేజీల వెండిని కూడా భక్తులు సాయిబాబా ఆలయానికి విరాళంగా



అందించారన్నారు. గత మూడు రోజుల వ్యవధిలో 205 మంది సాయి భక్తులు రక్తదానం కూడా చేశారని ఆయన వివరించారు.

# సీడ్ ప్లాంగ్‌కు నిధులు ఇవ్వండి

**మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే సంజయ్ వినతి**

హైదరాబాద్, (ప్రజామంటలు):

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.7 కోట్ల నిధులతో మంజూరైన సీడు ప్రాసెసింగ్ ఎ÷–లాంట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. మంత్రికి తెలిపారు. అందుకు సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కి కార్పొరేషన్ గ్రాంటు రూ.3.50 కోట్లు, ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా కార్పొరేషన్ గ్రాంట్ నుంచి రూ.1.24 కోట్లు ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి రూ.3.50 కోట్లు నిధులను వెంటనే విడుదల చేయాలని, తద్వారా షెడ్లు,యంత్రాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని మంత్రికి వివరించారు. తద్వారా ఎంతోమంది రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వినతి పత్రం అందజేశారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com